771) బౌళి

ప॥ వీడిగో నిలుచున్నాడు నిజనగరములోన । వేడుకొన్న ప్రతాపాన బెద్దహనుమంతుడు ॥

చ॥ ఇదె పుట్టు గౌపీనము హేమకుండలములతో- । నుదయించినా డిత డుర్వీమీదను ।
పదరి బాలార్కుని పండనుచు బట్టినాడు । వదలక దేవతలవర మందినాడు ॥

చ॥ నులిచి తా వాలము మిన్నులుమోవ జాచినాడు । జలధి దాటగ జంగ చాచినాడు ।
ఇల నసురలమీద వలచెయ్యెత్తినవాడు । నిలువెల్ల సాహసమై నిండుకొన్నవాడు ।
ఇక్కువతో శ్రీవేంకటేశ్వరుబంటైనవాడు । తక్కక లోకములెల్లా దయగాచేవాడు ॥